ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 83 | సోమవారం 24-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



## ప్రాథమిక ఆధారాలున్నాయి..
# లోతైన దర్యాప్తు జరపాల్సిందే

### జడ్జి ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంపై సీజేఐకి ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ ఉపాధ్యాయ సిఫారసు

**న్యూఢిల్లీ, మార్చి 23:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారానికి సంబంధించి.. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన నివేదిక ద్వారా పలు కీలక అంశాలు బయటపడ్డాయి! ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఈ వ్యవహారం గురించి మార్చి 15 సాయంత్రం తెలియగా.. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆయన ఈ విషయాన్ని సుప్రీం సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి పొద్దుపోయాక సుప్రీంకోర్టు అప్‌లోడ్ చేసిన 25 పేజీల డాక్యుమెంట్‌లో రెండో పేజీలోనే ఈ విషయం స్పష్టంగా ఉంది. జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణంలోని స్టోర్‌రూమ్‌లో సగం తగలబడిపోయిన డబ్బు కట్టలున్న నాలుగైదు గోనెసంచు లున్నట్టు ఢిల్లీ పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, సీజేఐకి ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఇచ్చిన నివేదిక, వారి మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు, ప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లో డబ్బుకట్టలున్న ఫొటోలు, వీడియో లింకుతో సహా.. మొత్తం 25 పేజీల పీడీఎఫను సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఇందులో జస్టిస్ ఉపాధ్యాయ సీజేఐకి ఇచ్చిన నివేదికలో పలు కీలక విషయాలు ఉన్నాయి.మార్చి 14వ తేదీన రాత్రి 11.30 గంటల సమయంలో జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణంలో జరిగిన అగ్ని ప్రమాదం, సగం కాలిన నోట్ల కట్టల గురించి ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా... మార్చి 15 సాయంత్రం 4.50 గంటల సమయంలో లఖ్‌నవూలో ఉన్న తనకు వెల్లడించారని తెలిపారు. అదే రోజు తాను ఆ విషయాన్ని సీజేఐ దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్నీ అందులో ప్రస్తావించారు. ప్రమాదం జరిగిన రోజు జస్టిస్ వర్మ వ్యక్తిగత కార్యదర్శి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశారని.. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయలేదని జస్టిస్ ఉపాధ్యాయ స్పష్టం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లోకి ఎవరో బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లేవీ లేవని.. జస్టిస్ వర్మ కుటుంసభ్యులకు, పనివారికి మాత్రమే దాంట్లోకి ప్రవేశం ఉందని తేల్చిచెప్పారు. ఆ గదికి తాళం కూడా ఉందన్న విషయాన్ని.. 15వ తేదీ ఉదయం ఆ గది నుంచి సగం కాలిన వస్తువులు, ఇతర వ్యర్థాలను తొలగించిన విషయాన్ని.. అక్కడున్న సెక్యూరిటీ గార్డ్ ధ్రువీకరించాడని వెల్లడించారు. ఘటనాస్థలికి వెళ్లి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తనకు కేటాయించిన రిజిస్ట్రార్ కమ్ సెక్రటరీని ఆదేశించానని.. లఖ్‌నవూ నుంచి వచ్చాక, 16వ తేదీన తాను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని చెప్పారు. అనంతరం సీజేఐని కలిసి వివరాలు సమర్పించినట్టు వెల్లడించారు. సీజేఐ ఆదేశాల మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మతో ఫోన్‌లో మాట్లాడానని, 17వ తేదీన ఉదయం 8.30 గంటల సమయంలో ఆయన తనను కలిశారని చెప్పారు.“మంటలు చెలరేగిన స్టోర్ రూమ్‌లో పనికిరాని వస్తువులు, పాడైపోయిన గృహపకరణాలు, పాత ఫర్నిచర్, పరుపుల వంటివాటిని పడేస్తాం. పనివారికి, తోటపని చేసేవారికి కొన్ని సందర్భాల్లో సీపీడబ్ల్యూడీ (కేంద్ర ప్రజాపనుల విభాగం) సిబ్బందికి కూడా ఆ గది అందుబాటులో ఉంటుంది” అని జస్టిస్ వర్మ తనకు చెప్పినట్టు వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ తనకు వాట్సాప్ ద్వారా షేర్ చేసిన ఫొటోలు, వీడియోలను (సగం కాలిన నోట్ల కట్టల తాలూకూ) చూపించగా.. అదంతా తనపై జరుగుతున్న కుట్రగా జస్టిస్ వర్మ పేర్కొన్నారని వివరించారు. 20వ తేదీన ఆ ఫొటోలు, వీడియోలను సీజేఐకి పంపినట్టు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదన గురించి తనకు సీజేఐ నుంచి సమాచారం వచ్చిందని, అందుకు తాను అంగీకరించానని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వివరాలు, జస్టిస్ వర్మ స్పందన, పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, తాను జరిపిన విచారణ ప్రకారం.. ఆ గదిలోకి పనివారు, తోటపనివారు, కుటుంబసభ్యులు, సీపీడబ్ల్యూడీ సిబ్బందికి తప్ప బయటివారెవరికీ ప్రవేశం లేదని తేల్చిచెప్పారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నందున ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు.

## త్వరలో ఎస్‌ఎల్‌బీసీ పునః ప్రారంభం

### చివరి గింజ పండే వరకు సాగర్ ఆయకట్టుకు నీరు అందిస్తాం: ఉత్తమ్



**పాలకవీడు, మార్చి 23:**
ఎల్ఎసబీసీ దుర్ఘటనతో పనులు నిలిచాయని, త్వరలోనే ఎస్ఎల్‌బీసీ పనులను తిరిగి ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామని చెప్పారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిండి ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తామన్నారు. గత బీ ఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో బ్రాహ్మణవెల్లెంల ప్రా జెక్టు వెనకబడిందని, దాన్ని పూర్తిచేస్తామని చెప్పా రు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్టులను పూర్తి స్థాయిలో మరమ్మతు చేయించి పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. నెమ్మికల్ ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేస్తామన్నారు. గంధమల్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని, వాల్ పుట్టింగ్‌లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కృష్ణానది నుంచి సాగర్‌కు వచ్చే నీటిలో కొంత కొరత ఉన్న మాట వాస్తవమేనన్న ఆయన గత ప్రభుత్వం నీటి వాటాను సరిగా వినియోగించుకోలేదని, ఈ పాపం వారిదేనని విమర్శించారు. శ్రీశై లం ప్రాజెక్టు నుంచి విద్యుదుత్పత్తిని ప్రారంభించి ఐదు టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తీసుకొస్తామన్నారు. చివరి గింజ పండేవరకు సాగర్ ఆయకట్టుకు నీరందిస్తామన్నారు. రేషన్‌కార్డున్న వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 30 (ఉగాది) నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## వక్ఫ్ బిల్లు.. రాజ్యాంగంపై దాడి!

### మత సామరస్యాన్ని దెబ్బతీసే బీజేపీ వ్యూహంలో భాగమే: జైరాం రమేశ్

**న్యూఢిల్లీ, మార్చి 23:** కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును రాజ్యాంగంపై దాడిగా కాంగ్రెస్ పేర్కొంది. శతాబ్దాల కాలం నుంచి బలంగా ఉన్న మన దేశ బహుళ మత సమాజ సామరస్యాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ నిరంతరంగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా దీన్ని తీసుకొచ్చారని ఆరోపించింది. తప్పుడు ప్రచారం చేయడం, దురభిప్రాయాలను సృష్టించడం ద్వారా మైనారిటీ వర్గాలను బూచిగా చూపేందుకు బీజేపీ యత్నిస్తోందని విమర్శించింది. వక్ఫ్ బిల్లు పూర్తిగా లోపభూయిష్టమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వక్ఫ్‌లను నిర్వహించేందుకు గత చట్టాల ద్వారా ఏర్పాటు చేసిన సంస్థల స్థాయి, అధికారాన్ని తగ్గించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ ప్రయోజనాల కోసం భూమిని ఎవరు దానం చేయవచ్చో నిర్ణయించడంపై ఉద్దేశపూర్వకంగా అస్పష్టత ఇచ్చారని, వక్ఫ్ నిర్వచనాన్నే మార్చారని రమేశ్ ఆరోపించారు. వక్ఫ్ పాలనను బలహీనం చేసేందుకు ప్రస్తుతం ఉన్నచట్టంలోని నిబంధనలు తొలగించారని, వక్ఫ్ భూములను అక్రమించిన వారికి రక్షణ కల్పించేలా మార్పులు చేశారని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాలు, వాటి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అంశాలపై కలెక్టర్లు, నియమించిన ఇతర రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు విశేష అధికారాలు కల్పించడాన్ని ఆయన తప్పుబట్టారు.

## కాంగ్రెస్‌వన్నీ బోగస్ మాటలే

### పొద్దుతిరుగుడు పంటనంతా కొనాలి: హరీశ్



**చిన్నకోడూరు, మార్చి 23 :**
రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పిన రాష్ట్ర సర్కార్ మాట తప్పిందని, కాంగ్రెస్ చెప్పేవన్నీ బోగస్ మాటలేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లాలో 11 వేల ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగైందని, 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల పంట వచ్చిందని చెప్పారు. పరిమితి లేకుండా పంటనంతా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## “కెసిఆర్ అన్నా మళ్ళీ రావే,” అంటుంర్రా!
# అది మిలీనియం జోక్!

## భ్రమల్లో క్యాడర్‌ను ఉంచుతున్న కెసిఆర్..

**వస్తావానికి కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గింది ఇదే అదునుగా మళ్ళీ మేమే అంటే ఎలా సాధ్యం**

**తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువత గాడి తప్పింది,**

**ఇంకా బిఆర్ ఎస్, కెసిఆర్ రావాలి అంటే హాస్యం కాక మరేమిటి!**

2 లో..




“6 దశాబ్దాలుగా సాగిన సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, దానికంటే ముందు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అంచెలంచెలుగా కాలం తో మారిన పరిణామక్రమాన్ని, తెలంగాణా సమాజం, ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. తెలంగాణ ఉద్యమ అంశాన్ని రాజకీయంగా వాడుకొని వదిలేసిన స్వార్ధ రాజకీయాలను అర్ధం చేసుకున్న చైతన్యాన్ని కూడా తెలంగాణ సమాజం వంట పట్టించుకున్న సందర్భాలు ఉన్నాయి. 2014లో సిద్దించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, ప్రత్యేక రాష్ట్ర పరిపాలనలో జరిగిన అభివృద్ధి ఫలాలు ఏలాంటివో, వాటి ప్రభావాలు యువతరం పై ఎలా ప్రభావితం చేసాయో కొన్ని మాట్లాడుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది”

## ప్రాంతీయ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

### కృత్రిమ మేధతో అనువాదం
### కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 23:** సుప్రీంకోర్టు తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతో అనువదించే ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్)ల సహకారంతో కోర్టులో జరిగే వాదనలు, తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువదించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. నేషనల్ ఇన్‌ఫర్మటిక్ సెంటర్ (ఎన్ఐసీ) ఇందులో కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంటులో ఇటీవల మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. తెలుగుతోపాటు అస్సామీ, బెంగాలీ, గారో, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, ఖాసీ, కొంకణి,



మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంథాలీ, తమిళం, ఉర్దూల్లోకి అనువదిస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం సుప్రీంకోర్టు రిజిస్ట్రీ.. ఐఐటీ-మద్రాసు సహకారం తీసుకుంటోందని తెలిపారు. అనువాదాలకు సంబంధించిన నమూనాలను 200 మంది అడ్వకేట్ ఆన్ రికార్డు(ఏవోఆర్)లకు అందించామని పేర్కొన్నారు. వాటిపై వారి అభిప్రాయాలను కోరామని తెలిపారు.

## “కెసిఆర్ అన్నా మళ్ళీ రావే,” అంటుంఁ్రా!

# అది మిలీనియం జోక్!

## భ్రమల్లో క్యాడర్‌ను ఉంచుతున్న కెసిఆర్..

**వస్తావానికి కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గింది ఇదే అదునుగా మళ్ళీ మేమే అంటే ఎలా సాధ్యం**

**తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువత గాడి తప్పింది,**

**ఇంకా బిఆర్ ఎస్, కెసిఆర్ రావాలి అంటే హాస్యం కాక మరేమిటి!**

**“6 దశాబ్దాలుగా సాగిన సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, దానికంటే ముందు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అంచెలంచెలుగా కాలం తో మారిన పరిణామక్రమాన్ని, తెలంగాణా సమాజం, ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. తెలంగాణ ఉద్యమ అంశాన్ని రాజకీయంగా వాడుకొని వదిలేసిన స్వార్ధ రాజకీయాలను అర్ధం చేసుకున్న చైతన్యాన్ని కూడా తెలంగాణ సమాజం వంట పట్టించుకున్న సందర్భాలు ఉన్నాయి. 2014లో సిద్ధించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, ప్రత్యేక రాష్ట్ర పరిపాలనలో జరిగిన అభివృద్ధి ఫలాలు ఏలాంటివో, వాటి ప్రభావాలు యువతరం పై ఎలా ప్రభావితం చేసాయో కొన్ని మాట్లాడుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది”**

తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ మర్చి 23: మళ్ళీ కెసిఆర్ ను కోరుకుంటున్నారా!అంటే ససేమిరా అంటున్నారు అనే సమాధానాలు వస్తున్నాయి. తెలాంగాణ వనరులు ఇక్కడే ఖర్చు పెట్టె అవకాశం ఒచ్చింది,కాని అలా జరుగ లేదు,నీళ్ల నిధులు, నియామకాల చుట్టూ తిరిగిన, తిప్పిన,ఉద్యమ ఫలితాలు మాత్రం అందలేదు. నీళు కోసం చేపట్టిన ప్రాజెక్టులు గత ప్రభుత్వానికి ఎటిఎం గా మారాయి అని మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణా రాష్టం అప్పుల కుప్ప గా మారడానికి, కాలేశ్వరం ఒక ఏటీఎంలో మారిందని ప్రతిపక్షాలు మాట్లాడు కున్న సందర్భానికి తెలంగాణ సమాజం కనెక్ట్ అయ్యింది అనేది పక్కా వాస్తవంగా తెలుస్తోంది...సమైక్య ఆంధ్ర పాలకుల పై పోరాటం చేసిన సందర్భంగా ఉన్న ఉద్యమం శక్తులు ఇప్పుడు కెసిఆర్ వెంటలేరు,పైగా కెసిఆర్ నిజం, అంతర మనిషిని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేశారు బిఆర్ ఎస్ పాలనకు వ్యతిరేకంగా బలమైన గొంతుకయ్యారు. అదే సందర్భంగా అన్ని పార్టీల్లోని ఉద్యమవ్యతిరేకులకు అప్పనంగా పదవులు అంటగాట్టి భజన మండళ్ళను ఏర్పాటు చేసుకున్నారానే అపవాదు మూట గట్టుకున్న ప్రచారం కెసిఆర్ పై కనపడుతోంది, విన పడుతోంది. రెండు పార్టీల నుండి కాంగ్రెస్ తెలుగు దేశం వచ్చిన క్యాడర్ తో అదే ఉద్యమకాలం నాటి పాత డైలాగులు, ఉపన్యాసాలు, మధ్య మధ్యలో నారా చంద్రబాబు అదిగో ఇదిగో అంటే తెలంగాణ జనం వేంటొస్తారు అంటే అది ఒక ఫోబియా మాత్రమే అనే అభిప్రాయాలు సర్వత్రా ఉన్నాయి

**యువత గాడి తప్పింది..**

ఉద్యోగనియామకం వెంటనే చేపట్టలేదు, ధరణి చుట్టూనే పరిపాలన మొత్తం తిరిగింది.తప్ప యువత పైన పరిపాలను కేంద్రీకృతం చెయ్యడం లో వైపల్యం చెందారు,ముక్యంగా డ్రగ్స్, గంజా, మారక ద్రవ్యాలు విచల విడి పెరిగింది, 2014 లో మద్యం పై ఆదాయం సుమారు 10వేలు ఉండేది ఇప్పుడు అది 40వేల 8 వందల కోట్లు పై చిలుకు అయ్యింది, గుడి బడి తేడా లేకుండా పక్కనే షాపులు నడుస్తున్నాయి, గంజా, డ్రగ్స్ చాకోలెట్స్ విద్యాలయాల్లో విక్రస్తున్నారు,ఓటుకు నోటు ధర పెంచారు, యువత సెల్ఫ్ కేరీర్ కంటే జెండాలు పట్టుకొని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు.వావి వరుసలు మాయం అయ్యాయి, రక్తం సంబంధం మధ్యలో పచ్చనోట్ల ప్రమేయం పెరిగింది. తల్లి కొడుకు, అన్న, తమ్ముడు అనే తేడా లేకుండా విచక్షణ కోల్పోయి చంపు కుంటున్నారు, తెలంగాణ వొస్తే రోల్ మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి బదులు విరుద్ధం పరిస్థితులు వచ్చాయి వీటికి కారణాలు ఎవరు అనే ప్రశ్నలు తెలంగాణ సమాజం ముందున్నాయి

**కాంగ్రెస్ సంస్థాగత ఐక్యత కోల్పోయి కొంత గ్రాప్ తగ్గింది..**

కాంగ్రెస్ లో గ్రాఫ్ తగ్గడానికి వారిలో ఉండే మితిమీరిన ప్రజా స్వామ్యం, అంతే తప్పవేరే చ్పెప్పుకునేంత లోపాలు లేవు రెండు,చేసిన పనులు



చెప్పు కోవడం లో వెనుక పడుతున్నారు ఇదే అదునుగా బి ఆర్ ఎస్ గ్రాప్ పెరిగింది, మళ్ళీ కెసిఆర్ ను కోరుకుంటున్నారు అని కెసిఆర్ ఉవ్విళు ఊరుతున్నారు అదంతా ఇంకొన్నాళ్ళు క్యాడర్ ను పదిల పరుచుకునే వ్యూ హం మాత్రమే అనే టాక్ నడుస్తోంది. రెండు జాతీయ పార్టీల నడుమ రాజకీయ సర్కస్ మాత్రమే అనే అనుమానాలు ఉన్నాయి.

**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం నిధుల దోపిడీ, ఈ -కార్ రేస్**

లిక్కర్ మాఫియా నేరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రూఫ్ చెయ్యడం లో కొంచం జాప్యం జరిగింది, కాని ప్రజల్లోకి ఆ అంశాలను పరిపూర్ణంగా సి ఏం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు ఫలితంగా కాంగ్రెస్ కు జనం పట్టం గట్టారు,కాని 15నెలల్లోనే రేవంత్ రెడ్డి ని ప్రజలనుండి వేరు చేయగల సమర్ధత కెసిఆర్ కు గాని క్యాడర్ కు గాని తెలంగాణ లో ఉంటుంది అంటే అతి అతిశయోక్తి మాత్రమే అనే బలమైన అంచనాలు తెలంగాణా విశ్లేషకుల్లో ఉన్నాయి.జంపింగ్ జపంగ్ లు అట్లోంచి. ఇంట్లోంచి వస్తున్న ఉత్సవ విగ్రహాలను మోపు జేసుకొని బురిడీలు అద్భుతాలు జరిగితే తప్ప కెసిఆర్ ఆయన బిఆర్ఎస్ ఇక గాలిలో దీపమే అనే విమర్శలు తెలంగాణ సర్వత్రా ఉన్నాయి

## సీతారామ ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి

**తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల డిమాండ్**




**తొలి సమయం, ఇల్లందు మార్చి 23:**
సీతారామా ప్రాజెక్టులో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని వెంటనే న్యాయ విచారణ చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఇల్లందు పట్టణ కేంద్రంలోని కొమరం భీం - అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ జంపాల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016లో ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని విశ్వ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా (%ణూ=%)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని విశ్వ డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్తిరికరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్యని ఆయన అన్నారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం సంబంధం లేదని విశ్వ ఆరోపించారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతి, అక్రమాలకు సంబంధించి ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరావు, ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ శాసనసభ్యులు కోరం కనకయ్య, మురళి నాయక్ రామచంద్రనాయక్ లు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు, అక్రమాలకు తావిస్తుందన్నారు. 2016లో ప్రతిపాదించి అనుమతించిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 7926.147 కోట్ల రూపాయలు కాగా రీడిజైన్ తర్వాత ఆ వ్యయాన్ని 13,243.50 కోట్ల రూపాయలకు పెంచి మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మెంతెన వసంతరావు, ఆదివాసి నాయకులు పూనెం మురళీకృష్ణ, మద్దెల నేతాజీ, ఎమ్మార్పీఎస్ ఇల్లందు మండల నాయకులు ఈదుల ముత్తయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కోడెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తొర్రూరు వాసవి క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారం

**విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు మార్చ్ 22**
నేడు తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షునిగా చిదిరాలు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి రాంబాబు, కోశాధికారిగా గోపారపు.నిరంజన్ ప్రమాణ స్వీకారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామా ఉపేందర్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం కలదు. ఇట్టి కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా గార్లపాటి శ్రీనివాసులు వేమిశెట్టి కిషోర్ కుమార్ అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మరియు వాసవి క్లబ్ అతిరథ మహారాజులు హాజరవుతున్న కార్యక్రమానికి తొర్రూర్ వాసవి క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని వాసవి క్లబ్ కమిటీ వారు ఆహ్వానించుచున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డినీ కలిసిన బానోతు విజయలక్ష్మి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మార్చి 23**



రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లా రాజకీయ పరిస్థితుల పై చర్చించారు.బిజెపి మహిళలకు మంచి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**తొలి సమయం వరంగల్ మార్చ్ 23**



పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జక్రియా ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే గారు వరంగల్ పశ్చిమ నియోజవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులందరం కలిసి ముస్లిం సోదరులకు కబరస్థాన్ కోసం 3 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు.ఈ మేరకు సంబధిత పత్రాలను ముస్లిం మత పెద్దలకు అందించారు.నియోజకర్గంలో దాదాపు 19 ఏళ్లుగా ప్రతియేటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు చేస్తున్నానని,అల్లా ఆశీస్సులతో మీ ముందు ఎమ్మెల్యేగా నిలిచానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాజకీయంగా ముస్లింలకు ప్రత్యేక అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీమతి కడియం కావ్యగారు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారు, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్ మరియు ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు-ఒక పవిత్ర సమాగమం

**తొలి సమయం వరంగల్ మార్చ్ 23**



ఈ 30 రోజులు ఉపవాసం పాటించ టం మన దైవభక్తిని పెంపొందిం చుకుంటాము. ఉపవాస విరమణ సమయంలో జరిగే ఇఫ్తార్ విందు కేవలం భోజన సమయమే కాదు, ఒకరికొకరు ప్రేమతో మమకారంతో కలిసే పవిత్ర సమయమూ కూడా. ఇది స్వయంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన విధానము. ఇఫ్తార్ విందు , సమాజాన్ని మరింత దగ్గరగా తీసుకువచ్చే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇందులో భాగస్వామ్యం కావడం ద్వారా మేము పేదలతో, అవసరమైన వారితో మమేకమవుతూ, సహాయ సహకారాలు అందించగలుగుతు న్నాము. ఈ పవిత్ర సమయాన్ని ఉపయోగించుకుని ప్రార్థనల ద్వారా దైవానుగ్రహాన్ని కోరుకుందాం. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, సమాజంతో ఈ అద్భుతమైన మతపరమైన అనుభూతిని పంచుకుందాం. జజాకల్లాహు ఖైర్! అల్లాహ్ మన ప్రార్థనలను అంగీకరించి, మన్నన కల్పించుగాక! వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం మైనారిటీ సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతున్నది అలాగే ఏప్పటికీ మైనార్టీ సోదరులకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలు పాలుపంచుకుంటారని అనడు మన ప్రియతమ నాయకులు కెసిఆర్ హయమంలో మైనార్టీ వర్గానికి ప్రతి ఒక్కరికి షాది ముబారక్ తో పాటు ప్రతి సంవత్సరం రంజాన్ మాసం నందు పేద మైనారిటీలకు దుస్తుల పంపిణీ చేయడం జరిగినది కానీ ఈనాడు ఈ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు కావున టిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మైనార్టీలకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మైనారిటీ సోదరులు మరియు మత పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతిపక్షల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మద్దు

**దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు**

**ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**



**తొలిసమయం హైదరాబాద్ మర్చి 23:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పథకాల పట్ల ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఆదివాసి విభాగ చైర్మన్ భానుత్ గోవింద నాయక్ ఓ ప్రకటన లో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక దోపిడీకి అప్పుల పేరు పెట్టిందని అన్నారు ఆ అప్పుల వడ్డీ కట్టడానికి కాంగ్రెస్ పార్టీ పడుతున్న పంటలు వర్ణనాతీతం అన్నారు ప్రజల వద్దకు పాలన అనే ఒక స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది అన్నారు.. గత ప్రభుత్వము చేసిన దోపిడీ పట్ల ప్రజలు స్పష్టమైన వైఖరికి వచ్చాకనే కాంగ్రెస్ పార్టీని గెలిపించారు అని గుర్తు చేశారు.. అదే చైతన్యాన్ని ప్రజలు కొనసాగించాలని కోరుకున్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాల హామీలను అర్హతలను బట్టి అమలు కావడం ఖాయమని అధివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు బీఆర్ఎస్ -బిజెపి పార్టీ దొందు దొందుగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలను పక్క దోవ పట్టిస్తున్నారని అన్నారు లేనిపోని అపోహలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం పట్ల ప్రజలు అప్రమంతంగా ఉంటూనే వారిని గమనించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలయ్యే పథకాలన్నీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు కావాలనే ప్రతిపక్షులు అనవసరంగా రాద్ధాంతలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీ పైన పని కట్టుకొని వారు ఆసత్య ప్రచారాలను చేయడం దిగజారుడు రాజకీయాలకు నీచంగా పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత నీరు పేదలైన వర్గాలకు ప్రభుత్వ పథకాలను అందించడం అది ప్రభుత్వ బాధ్యతనని అన్నారు తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరయంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు ఖానాపూర్ వెడ్మ భోజ్జు పటేల్ నియోజకవర్గ వ్యాప్తంగా వెనుకబడిన గిరిజన ఆదివాసి మండలల నే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అభినందించారు అట్టడుగునున్న ప్రజలకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యమ్ అన్నారు ఆత్రం రాజేశ్వర్ ఆత్రం వసంతరావు ఊర్వేత ఆనందరావు జాదవ్ రోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువత షాహిద్ వేడుకలు

**అమరవీరులనుస్మరించుకోవాలి : డా,నాగరాజు**

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 23:**
భరతమాత ముద్దుబిడ్డలు స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల 94 వ వర్ధంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు.మొదట స్థానిక విస్డం స్కూల్ సర్కిల్ దగ్గర సుఖ్ దేవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, తదుపరి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి స్థానిక శ్రావణి రెస్టారెంట్ ఎదురుగా రాజ్ గురు చిత్రపటానికి పూలమాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల యొక్క త్యాగ ఫలితంగానే మనం ఈరోజు ప్రతిఫలాలను అనుభవిస్తున్నాము మరి అటువంటి స్వాతంత్ర్య సమరయోధులను యువత తప్పక స్మరించుకోవాలని, భగత్ సింగ్ సుగుదేవ్, రాజ్ గురువుల ప్రాణత్యాగం మరువలేనిదని మానుకోటలో సుఖ్ దేవ్, రాజ్ గురుల విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రోహిత్ మైస, కన్వీనర్ బోనగిరి



లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ వోబ్బిలి శెట్టి రామకృష్ణ ,సామ శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు సోమయ్య, మధు,రఘు ,చింతల శివకృష్ణ, బాలలు రిదీ ప్రియాన్ష,రుద్రాన్ ,మేఘ దత్తాత్రేయ సావర్కర్ తదితరులు పాల్గొన్నారు

## మూడు రోజుల్లో మాడవీధులకు సంబంధించి

# స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం

**శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడవీధుల పనుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం...**

**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...**

**శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం మార్చి 23**
ఏప్రిల్ 6, 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన



ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ..

**- పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా**

**- ప్రెస్ క్లబ్ కు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్కు ఆదేశాలు ఇచ్చిన పొంగులేటి. - మంత్రిని కలిసిన టియుడబ్ల్యూజే ఐజేయూ నేతలు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 23**
జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యు జే (ఐ జే యు) ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యు జే (ఐ జే యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఖబర్దార్



**తొలి సమయం హైదరాబాద్ మర్చి 23:**
ఆదివాసి మహిళ కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు సరైనది కాదులి కార్పొరేటర్ బాణావత్ సుజాత నాయక్ కు క్షమాపణ చెప్పాలి ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్
ఆదివాసి మహిళా కార్పొరేటర్ బాణవత్ సుజాత నాయక్ పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఖబర్దార్ మా ఆదివాసి మహిళ కార్పొరేటర్ సుజాత నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన నువ్వు వెంటనే మా ఆడబిడ్డకు క్షమాపణ చెప్పాలని అదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఒక ఆదివాసి మహిళ అని చూడకుండా అహంకార పూరితమైన మాటలు మాట్లాడడం సమాజానికి సిగ్గుచేటని సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయ సమాజానికి పనికి రాడని తను తన పదవికి రాజీనామా చేయాలన్నారు ఆదివాసుల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు దొరల అహంకార ధోరణిని మార్చుకోకపోతే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివాసి కాంగ్రెస్ మండల చైర్మన్లు ఆత్రం ఊర్వేత ఆనందరావు రాజేశ్వర్ వసంతరావు వెడ్మ శేఖర్ జాదో రోహిదాస్ ప్రేమ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## "తల్లి దండ్రులారా బెట్టింగ్ మహమ్మారీ" నుండి పిల్లలు మీ జాగ్రత్త..

**ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ ను మానుకోండి**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 23 :**



బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి, బెట్టింగుల పిల్లలనుండి పిల్లలను కాపాడుకో వాలని జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేక పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అనేక విషయాలను సూచనలు చేశారు. కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి.అన్నారు. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం అని విమర్శలు చేసారు. చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త అని హెచ్చరిక చేశారు. పెద్దలకు సూచనలు చేశారు ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండిఅన్నారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి. ఐపీల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.

## కమిటీ సభ్యుడు మానవ హక్కులను పరిరక్షించడంలో ముందుండాలి

**తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కాసాని మురళి**

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 23:**



హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా,వరంగల్ సరస్వతి మందిర్ ప్రాంగణంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించారు సిద్దిపేట జిల్లా కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించారు శ్రీమంత లక్షణాచారి, సిద్దిపేట జాయింట్ సెక్రెటరీ చిలుక రామచంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి,ఎడ్యుకేషన్ సెల్ మురళి సార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి మహేష్, రాజశేఖర్,వచ్చి ప్రసంగించడం జరిగింది మానవ హక్కుల పై అవగాహన నిర్వహించి పరిష్కారం మార్గాలు చూపించడం జరిగింది, వినియోగదారుల హక్కుల చట్టాలు బాలబాలికల చట్టాలు, విద్యకు చట్టం సమాచార హక్కు చట్టం, రాజ్యాంగం ప్రాథమిక హక్కులు బాధ్యతల గురించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది,దీనికి హాజరైన వారు రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ గాడి పల్లి అరుణ రెడ్డి గారు, మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మా గౌడ్,అపర్ణ రేణుక, మెదక్ డిస్టిక్ నందకిషోర్, విజయ్, చిలుక శ్రీను,మాజీ జెడ్పిటిసి అయ్యోంగాల పోచయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిసిసి అధికార ప్రతినిధిని కలిసిన దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 23**



దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి పిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి లింగారెడ్డి రాంరెడ్డి నవీన్ రెడ్డి పొన్నేటి బాలాజీ వెలిశాల శంకర్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 23 :**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, టీపీసీసీ అధికార ప్రతినిధులు పొత్నం ప్రమోద్, రవళి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, నాగేంద్ర త్రివేది, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా నాయకులు పెదబాబు, తదితరులు ఇఫ్తార్ దావత్ లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 1000 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాస ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్, రైల్వే బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మసూద్, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ వాసు, కనుకుంట్ల శ్రీను, జనసమతి ప్రసాద్, ఆర్టీఏ బాదర్ల జోషి, టెలికం బోర్డ్ సభ్యులు బోదాసు కనకరాజు, నాయకులు పూనెం శ్రీను, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నా వంతుగా సహాయ సహకారాలు అందించడమే నా సంకల్పం

**బిజెపి రాష్ట్ర నాయకులు నేషనల్ ఎగ్ కోఆర్డినేటర్ కమిటీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**100 మందికి 60వేల విలువ గల ఫాస్ట్ ఫుడ్ కార్ట్స్ పంపిణీ...**

**తొలిసమయం వరంగల్ మార్చి 23**



పేద ప్రజలకు నా వంతుగా సహాయ సహకారాలు అందించడమే నా సంకల్పం అని నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఫాస్ట్ ఫుడ్ కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నామని బిజెపి రాష్ట్ర నాయకులు, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. వరంగల్ నగరంలోని ఓ సిటి లోని ప్రదీప్ రావు నివాసం వద్ద నెక్ చైర్పర్సన్ అనురాధ దేశాయి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమంలో 100 మంది పేద చిరు వ్యాపారులకు ఫాస్ట్ ఫుడ్ కార్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయి డ్రీమ్ ప్రాజెక్ట్ అయినా ఫాస్ట్ ఫుడ్ కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ కోడిగుడ్ల వినియోగం పెంచడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలన్నారు. ఇప్పటివరకు 300 మంది చిరు వ్యాపారులకు ఉచితంగా ఫాస్ట్ ఫుడ్ కార్ట్ ఇవ్వడం జరిగిందని, మరో 500 మంది చిరు వ్యాపారులకు ఇవ్వడం జరుగుతుందని, ఒక్కొక్క ఫాస్ట్ ఫుడ్ కార్టు 60 వేల విలువ ఉంటుందని, పేద చిరు వ్యాపారులు రోడ్లపై చాయ్, బిస్కెట్, సమోసా, ఆమ్లెట్ వంటి తినుబండరాలు అమ్మేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేద ప్రజలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడమే తన సంకల్పమని బిజెపి రాష్ట్ర నాయకులు, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు, పౌల్ట్రీ రైతులు రామారావు, రాంప్రసాద్, రామచంద్రరావు శ్రీనివాసరెడ్డి, ఎన్ఈసిసి హైదరాబాద్ విజయ్ కుమార్, రాజీవ్, వరంగల్ జోన్ మార్కెట్ సర్వైవర్ వినయ్ పటేల్, బిజెపి లీడర్లు, ఇతర కోళ్ల రైతులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ఎంపీ డా. కడియం కావ్య**

**తొలిసమయం వరంగల్ మార్చి 23**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. సాముహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈ వీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

**దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు**

**నియోజకవర్గంలో పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలి**

**రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి**

**కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి**

**హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**




**తొలి సమయం వరంగల్ మార్చ్ 23**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. %=ఔా% సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు ,%ూజు, ఱజు,జుజు,ాజ% లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజిఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు.సమీక్ష సమావేశంలో కరీంనగర్ , సిద్దిపేట ,హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ,మండల అధికారులు ,హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# స్వాతంత్రం తెచ్చిన మనమే రాజ్యాంగం కాపాడాలి

**కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకుల పిలుపు**



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 23:**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాల, సన్నాహక సమావేశం కొత్తగూడెం పట్టణంలో గల కేసీ ఓఏ క్లబ్ లో నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిధులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, సీనియర్ శాసనసభ్యులు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు రవళి రెడ్డి, ప్రమోద్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ గారిని "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మరియు ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసరం, జిల్లా పార్టీ అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా ప్రిపరేషన్ సమావేశంలో భద్రాచలం మరియు కొత్తగూడెం లకు కో ఆర్డినేటర్ గా నియమితులైన ప్రమోద్ కుమార్ హాజరై బిజెపి-ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్ ని అవమానించి, రాజ్యాంగాన్ని ఎలా కించపరుస్తూ వచ్చిందో ప్రజలకు తెలుపుతు అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి గ్రామాలు మరియు పట్టణాల ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో పాదయాత్రలు చేపట్టనున్నామని అన్నారు. పినపాక మరియు ఎల్లందు నియోజకవర్గాల కోర్డినేటర్ రవళి రెడ్డి మాట్లాడుతూ జనవరి 3న ప్రారంభించబడిన ఈ ప్రచారం జనవరి 26, 2026న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో రాజ్యాంగం మరియు గణతంత్రం యొక్క 76 సంవత్సరాల జ్ఞాపకార్థం 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'తో జరిగే గొప్ప ర్యాలీతో ముగుస్తుంది అని చెప్పారు. దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులను "కించపరచటానికి" బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని హెూం మంత్రితో క్షమాపణ చెప్పిస్తారని మేము ఆశించామని.. కానీ ప్రధాని అమిత్ శా కి మద్దతు ఇచ్చి అంబేద్కర్ ని అవమానించడంలో భాగస్వామి అయ్యారు" అని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం ద్వారా అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చగలమని బిజెపి నమ్మకంగా ఉందని, కానీ అది జరగలేదని పేర్కొన్నారు. జరిగి ఉంటే రాజ్యాంగం మారడమే కాకుండా.. మహాత్మా గాంధీ చిత్రం కూడా కరెన్సీ నోట్ల నుండి తొలగించబడి ఉండేదేమో అని అన్నారు.. బీజేపీ దేశంలో దళితులు మరియు ఆదివాసీలపై బహిరంగంగా అన్యాయం చేయడమే కాకుండా, వారి చట్టాలను కూడా బలహీనపరుస్తుందని.. బీజేపీ రాజ్యాంగ మరియు ప్రజాస్వామ్య సంస్థలకు ఎప్పుడు వ్యతిరేకంగానే చేస్తుందని.. పొదెం వీరయ్య మరియు అతిధులు మాట్లాడుతూ దేశానికి అపారమైన సేవలు అందించిన మహాత్మా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి ప్రముఖులను ఎవరూ భర్తీ చేయలేరు అని అన్నారు. బిజెపి చర్యలు మరియు అంబేద్కర్‌కు జరిగిన "అవమానం" గురించి దేశ ప్రజలను మేల్కొలిపి చెప్పడం ఈ ప్రచారం యొక్క లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ ప్రచారం కోసం కరపత్రాన్ని కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అజాంజాహి మిల్లు కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ శాసనసభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం నన్నపునేని నరేందర్**

తొలి సమయం వరంగల్ మార్చ్ 23



అజాంజాహి మిల్లు కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ శాసనసభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం హన్మకొండ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో అజంజాహి మిల్లు కార్మికులతో మాజీ శాసనసభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం నన్నపునేని నరేందర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈసందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సాక్షత్తు రేవంత్ రెడ్డి అజాంజాహి మిల్లు కార్మికులు ఎక్కడ స్థలం కోరితే అక్కడ ఇస్తామని హామీ ఇచ్చారు కార్మికులను నమ్మించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని మోసం చేశారుకార్మిక భవనం కాపాడాలని కార్మికులు తిరగని నాయకుడు లేరు కార్మిక భవనం సర్వే నెంబర్ మార్చి గొట్టిముక్కల నరేష్ రెడ్డి అనే వ్యక్తికి అప్పగించారు 2015లో కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మార్వో ద్వారా సర్వే నెంబర్ మార్చారు కార్మిక భవన్ కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి వ్యవసాయ భూములను మాత్రమే మ్యుటేషన్ చేసే హక్కు ఉంటుంది.. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నెంబర్ ఉన్న భవనాన్ని మ్యుటేషన్ చేసిన ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలి వెంటనే ఇతరులకు ఇచ్చిన కార్మిక భవన్ భూమి హక్కుల అనుమతులను రద్దు చేయాలి.. నిజనిర్ధారణ కమిటీ వేయాలిమేడే వరకు కార్మికులకు న్యాయం చేయకుంటే.. కార్మికులంతా నిరసన తెలుపుతారు.. వ్యక్తిగతంగా భవనాన్ని నిర్మించుకుంటారు దొంగేదొంగ అన్నట్టు అర్ధరాత్రి కార్మిక భవనాన్ని కూల్చేసి.. కొండా మురళి ప్రైవేట్ వ్యక్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టింది నిజం కాదా.. ?.. కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్మిక భవన్ భూమిని మ్యుటేషన్ చేసింది నిజం కాదా..?ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలోనే అజాంజాహి మిల్లు మూతపడింది ఆనాడు 451మంది కార్మికులు ఉంటే.. 318 మందికి అన్యాయం చేసి 131 మందికి స్థలాలు ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కుడా స్థలాలను అమ్ముకున్నది నిజం కాదా..?సుప్రీంకోర్టు 131 మందికి ఇచ్చినట్టే 318 మందికి స్థలాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది సుప్రీం కోర్టు సర్వే నెంబర్లతో సహా ఏ స్థలం కార్మికులకు కేటాయించాలని చెప్పిందో ఆ స్థలాన్నే ఇవ్వాలి ఎన్నికల సందర్భంగా అజాంజాహి మిల్లు స్థలాలనే ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు కార్మికులను అవమానించేలా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతున్నారు సాక్షాత్తు మంత్రి మూడు నెలలు గడిచిన తర్వాత మీకు ఇంత మునుపే భూములను కేటాయించడం జరిగినది వాటిని మీరు అమ్ముకోవడం జరిగిందని చెప్పడంతో కార్మికులు తీవ్ర ఆందోళనకు గురికావడం జరిగినది వారికి ఎక్కడ కేటాయించారో ఆ భూములను ఎవరు అమ్ముకున్నారు చెప్పాల్సిన బాధ్యత మంత్రి పైన ఉందని కార్మికులు మొత్తం ముక్తా కంఠం తో ఆవేదన వ్యక్తం చేయడం జరిగినది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజాంజాహి మిల్లు కార్మికులకు పట్టాలు ఇవ్వాలి కార్మిక భవన్ స్థలాన్ని తిరిగి కార్మికులకు అప్పగించాలి.. మేడే వరకు సమయం ఇస్తున్నాం.. లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం కార్యక్రమంలో అజంజాహి మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101